నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
1 నవంబర్ 2023
పేజీలు 8

**సిద్ధార్థ్ మృదుల్**

మణిపూర్ హైకోర్టు 7వ ప్రధాన న్యాయమూర్తిగా సిద్ధార్థ్ మృదుల్ అక్టోబర్ 16న నియమితులయ్యారు. ఆ రాష్ట్ర గవర్నర్ అనుసూయ ఉయికే ఆయనతో ప్రమాణం చేయించారు. గత సీజేగా పనిచేసిన జస్టిస్ సంజయ్ కుమార్ పదోన్నతిపై సుప్రీంకోర్టుకు ఫిబ్రవరిలో బదిలీ అయ్యారు. తాత్కాలిక సీజేగా ఎంవీ మురళీధరన్ పనిచేశారు. సిద్ధార్థ్ మృదుల్‌ను సీజేగా జులై 5న సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. దాదాపు మూడు నెలల తర్వాత కేంద్రం ఈ నియామకం చేపట్టింది.

# తెలంగాణ నుంచి యూనికార్న్ క్లబ్‌లో చేరిన మొదటి స్టార్టప్?

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు – పథకాలు

**1. స్టేట్‌మెంట్స్**

ఎ. 2021–22లో తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల నుంచి ప్రాథమికోన్నత పాఠశాలలకు చేరుకున్న విద్యార్థుల శాతం 97.01, ప్రాథమిక పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలకు చేరుకున్న విద్యార్థుల శాతం 96.29. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ.

బి. 2022–23 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధనగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది

సి. తొలిమెట్టు అనే కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల అవగాహన కల్పిస్తుంది

డి. టాస్క్ (టీఏఎస్‌కే) కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, అధ్యాపకులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది

**సరైన సమాధానాన్ని గుర్తించండి.**

1) ఎ, బి   2) బి, సి, డి
3) ఎ, బి, డి   4) ఎ, బి, సి, డి

**2. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019–21 ప్రకారం తెలంగాణలో అక్షరాస్యత శాతం?**

1) 71.4   2) 72.4
3) 73.4   4) 74.4

**3. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను భర్తీ చేయడానికి అమలు చేస్తున్న ఆన్‌లైన్ వ్యవస్థ?**

1) ఫ్రెండ్   2) దోస్త్
3) తెలంగాణ   4) టాస్క్

**4. స్టేట్‌మెంట్స్**

ఎ. మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకం (2016) ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు స్కాలర్‌షిప్స్ అందిస్తున్నారు

బి. డా. బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం (2014) ద్వారా విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తున్నారు

సి. మౌలానా ఆజాద్ విదేశీ విద్యానిధి పథకం (2015) ద్వారా విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తున్నారు

**సరైన వాటిని గుర్తించండి?**

1) ఎ   2) ఎ, బి
3) ఎ, సి   4) ఎ, బి, సి

**5. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన వ్యాపార ఇంక్యుబేటర్ పథకం ఉద్దేశం?**

1) బహుళజాతి సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం
2) వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం
3) జీవనోపాధికి ఆర్థిక సహాయం అందించడం కోసం భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా (ఎంఎస్‌ఎంఈ) సంస్థల సహకారంతో 6 ప్రభుత్వ ఐటీఐల ద్వారా ఇంక్యుబేటర్ కేంద్రాలను నెలకొల్పడం
4) సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా (ఎంఎస్‌ఎంఈ) సంస్థల సహకారంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం ఇంక్యుబేటర్లను నెలకొల్పడం

**6. తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ 10 శాతానికి పెంచిన ప్రభావం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**

1) 2022, సెప్టెంబర్ 30
2) 2022, నవంబర్ 30
3) 2022, డిసెంబర్ 30
4) 2023, జనవరి 30

**7. జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. తెలంగాణలో వికలాంగుల జనాభా (2011) | 1. 32,69,579 |
| బి. వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన టోల్‌ఫ్రీ నంబర్ | 2. 155326 |
| సి. తెలంగాణ వృద్ధుల జనాభా | 3. 14567 |
| డి. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన టోల్‌ఫ్రీ నంబర్ | 4. 10,46,822 |

1) ఎ–1, బి–2, సి–3, డి–4   2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–3, బి–2, సి–1, డి–4   4) ఎ–4, బి–2, సి–1, డి–3




**8. స్టేట్‌మెంట్స్**

ఎ. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని 2018 నుంచి అమలు చేస్తున్నారు

బి. ఆహార భద్రత కార్డును కలిగి ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారు

సి. ఆహార భద్రత కార్డును కలిగి ఉండి, 18 ఏండ్లు దాటిన మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారు

డి. 2022లో జరిగిన సమ్మక్క సారక్క జాతరలో సుమారు కోటి మంది భక్తులు పాల్గొన్నారు

**సరైన సమాధానాన్ని గుర్తించండి.**

1) ఎ, బి, సి   2) బి, సి, డి   3) సి, డి   4) బి, సి

**9. అంత్యోదయ అన్న యోజన పథకంలో ఒక్కో కార్డుకు ఎన్ని కిలోల ఆహార ధాన్యాలను అందిస్తున్నారు?**

1) 10   2) 25   3) 35   4) 40

**10. ఉద్యమ్ (యూడీవైఏఎం) పోర్టల్ దేనికి సంబంధించింది?**

1) భారీ పరిశ్రమలు   2) మెగా పరిశ్రమలు
3) సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
4) కుటీర పరిశ్రమలు

**11. ఖాయిలాపడిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సంస్థ?**

1) తెలంగాణ ఇండస్ట్రియల్ లిమిటెడ్
2) తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ లిమిటెడ్
3) తెలంగాణ ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ లిమిటెడ్
4) తెలంగాణ ఇండస్ట్రియల్ మైక్రో, స్మాల్ ఇండస్ట్రీస్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

**12. ఆన్‌లైన్ మాల్, 'మేడ్ ఇన్ తెలంగాణ' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?**

1) 2021, నవంబర్ 8
2) 2022, నవంబర్ 8
3) 2023, జనవరి 8
4) 2023, జూన్ 2

**13. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించిన తెలంగాణ స్టేట్ గ్లోబల్ లింకర్..**

1) అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడం కోసం ఏర్పాటైన డిజిటల్ వేదిక
2) సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్లోబల్ కొనుగోలుదారులు, అమ్మకందారులను అనుసంధానం చేయడం, ఉపాధి అవకాశాల విస్తరణకు దోహదపడే డిజిటల్ నెట్‌వర్కింగ్
3) సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల విస్తరణకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక సహాయాన్ని అందించేందుకు రూపొందించిన డిజిటల్ నెట్‌వర్కింగ్
4) భారీ, మెగా పరిశ్రమలు అంతర్జాతీయ మార్కెట్‌ను ఎదుర్కొనే విధంగా వాటికవసరమైన సాంకేతికతను అందించే డిజిటల్ వేదిక

**14. రాష్ట్ర ప్రభుత్వం 2017లో ప్రారంభించిన వీ హబ్ (మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం) ఉద్దేశం?**

1) బలహీన వర్గాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల సహాయ సహకారాలను అందించడం
2) రాష్ట్రంలోని కొత్త మహిళా పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్ సదుపాయాలను, ప్రభుత్వంతో అనుసంధానం, ప్రపంచ నెట్‌వర్క్‌కు సహకారాన్ని అందించడం
3) షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్ సదుపాయాలను, ప్రపంచ స్థాయి నెట్‌వర్కింగ్‌ను కల్పించడం
4) మైనారిటీ వర్గాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్ సదుపాయాలను, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సహాయాన్ని, సబ్సిడీ సదుపాయాన్ని ద్వీపాక్షిక ప్రాతిపదికన కల్పించడం

**15. తెలంగాణ నుంచి యూనికార్న్ క్లబ్‌లో చేరిన మొదటి స్టార్టప్?**

1) డార్విన్‌బాక్స్   2) డార్విన్ ఫిల్టర్
3) డార్విన్ క్యాప్   4) డార్విన్ బ్యాట్

**16. తెలంగాణ ప్రభుత్వం 2017లో ప్రారంభించిన ది తెలంగాణ హ్యాండ్లూమ్ వీవర్స్ థ్రిఫ్ట్ ఫండ్ సేవింగ్స్ అండ్ సెక్యూరిటీస్ స్కీమ్‌ను ఏ పేరుతో పిలుస్తున్నారు?**

1) చేనేతకు చేయూత
2) నేతన్నకు చేయూత
3) నేతన్నకు భరోసా   4) చేనేతకు భద్రత

**17. స్టేట్‌మెంట్స్**

ఎ. చేనేత మిత్ర పథకం ద్వారా నూలు, రంగులు, రసాయనాలను 40 శాతం సబ్సిడీకి చేనేత కార్మికులకు అందిస్తున్నారు

బి. రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో పత్తిని పండిస్తున్న వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును 2017లో ఏర్పాటు చేశారు

సి. రైతు బీమాతో సమానంగా తెలంగాణ ప్రభుత్వం 2022లో నేతన్న బీమా పథకాన్ని ప్రారంభించింది

**సరైన సమాధానాన్ని గుర్తించండి?**

1) ఎ   2) బి   3) ఎ, బి   4) ఎ, బి, సి

**18. గోల్కొండ ట్రేడ్ మార్క్ దేనికి సంబంధించింది?**

1) తెలంగాణ రాష్ట్ర హస్తకళలను మార్కెటింగ్ చేయడం
2) తెలంగాణ రాష్ట్ర విత్తనాలను మార్కెటింగ్ చేయడం
3) తెలంగాణ కుటీర పరిశ్రమల ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం
4) తెలంగాణ హార్డ్‌వేర్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం

**19. హైదరాబాద్ ఫార్మా సిటీకి సంబంధించి సరికాని అంశం?**

1) 14,029 ఎకరాల్లో విస్తరించి రూ.64 వేల కోట్ల పెట్టుబడితో 4.20 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించనున్న ప్రపంచంలోనే మొదటి ఫార్మా సిటీ
2) పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం చేత నిమ్జ్ హోదా పొందిన ప్రాజెక్ట్
3) ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి లేదు
4) ఈ ప్రాజెక్ట్ జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉంది

**20. తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను గనుమల మంత్రిత్వ శాఖ ఏ సంవత్సరంలో నేషనల్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీగా ప్రకటించింది?**

1) 2015   2) 2016
3) 2017   4) 2018

**21. 2021–22లో రాష్ట్రం నుంచి జరిగిన మొత్తం ఎగుమతుల్లో సేవల రంగం వాటా?**

1) 49.13 శాతం   2) 59.13 శాతం
3) 69.13 శాతం   4) 79.13 శాతం

**22. తెలంగాణ రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతి చేసిన (2021–22) మొదటి మూడు దేశాలు వరుసగా..**

1) అమెరికా, చైనా, బంగ్లాదేశ్
2) అమెరికా, రష్యా, చైనా
3) చైనా, అమెరికా, బ్రెజిల్
4) బ్రెజిల్, బ్రిటన్, బంగ్లాదేశ్

**23. తెలంగాణలో వస్తువుల ఎగుమతుల్లో (2022–23) మొదటి మూడు జిల్లాలు..**

1) మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి
2) హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి
3) మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సంగారెడ్డి
4) రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి

**24. స్టేట్‌మెంట్స్**

ఎ. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ (2020)లో తెలంగాణ రాష్ట్రం టాప్ అచీవర్స్ కేటగిరీలో చేరింది

బి. 2022–23 (జనవరి)లో టీఎస్ ఐపాస్ ప్రభావంతో 2518 కొత్త పరిశ్రమల ద్వారా రూ.20,237 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు కొత్తగా 72908 మందికి ఉపాధిని కల్పించారు

సి. నీతి ఆయోగ్ ప్రకారం దేశం నుంచి జరిగే మొత్తం ఎగుమతుల్లో 75 శాతం వాటాను అందించిన మొదటి రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటి

**పై వాటిలో సరైనవి గుర్తించండి?**

1) ఎ   2) బి   3) ఎ, బి   4) ఎ, బి, సి

**25. 2020–21 ప్రకారం తెలంగాణలోని మొత్తం కార్మికుల్లో సేవా రంగంలో పని చేస్తున్న వారి శాతం?**

1) 29.21 శాతం   2) 31.21 శాతం
3) 33.21 శాతం   4) 35.21 శాతం

**26. 2022–23లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సేవా రంగం అందించిన వాటా?**

1) 62.81 శాతం   2) 63.81 శాతం
3) 64.81 శాతం   4) 65.81 శాతం

**27. రాష్ట్రంలోని మొత్తం బ్యాంకుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకుల శాతం?**

1) 30.51   2) 31.61
3) 32.71   4) 33.72

**28. రాష్ట్రంలో మానవ మూలధనం, పెట్టుబడి, నైపుణ్య కార్మికులు, వ్యాపార వాతావరణం, భద్రత, పర్యావరణం వంటి కొలమానాల ఆధారంగా నీతి ఆయోగ్ రూపొందించిన ఆవిష్కరణ సూచిక-2022లో తెలంగాణ స్థానం?**

1) 1   2) 2   3) 3   4) 4

**29. 2021–22లో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా కల్పించిన 1,49,506 ఉద్యోగాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం ఐటీ ఉద్యోగుల సంఖ్య?**

1) 7,78,121   2) 8,88,125
3) 9,88,141   4) 9,99,929

**30. వ్యవసాయ భూముల లావాదేవీల కోసం రూపొందించిన ధరణి వెబ్ పోర్టల్‌ను ఎప్పుడు ప్రారంభించారు?**

1) 2020, జూన్ 2
2) 2020, జులై 29
3) 2020, అక్టోబర్ 29
4) 2020, నవంబర్ 30

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-2, | 4-2, |
| 5-3, | 6-1, | 7-4, | 8-3, |
| 9-3, | 10-3, | 11-2, | 12-1, |
| 13-2, | 14-2, | 15-1, | 16-2, |
| 17-4, | 18-1, | 19-3, | 20-2, |
| 21-3, | 22-1, | 23-3, | 24-4, |
| 25-3, | 26-1, | 27-1, | 28-2, |
| 29-1, | 30-3. | | |

నూతనకంటి వెంకట్
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్–1 అధికారుల సంఘం
9849186827

